# బల్లచెక్క

### వివినమూర్తి

**విశాఖపట్టణం** పెద్దది. దాని నిండా ఇళ్ళున్నాయి. కొన్ని పెద్దలకు తగినట్టు పెద్దగా ఉంటే, కొన్ని పేదలకు తగినట్లు పేదగా ఉంటాయి.

అందులో కొన్ని డాబా తోటలోనూ ఉన్నాయి.

పెద్దా చిన్నా భేదం జన్మ జన్మలనుంచీ ఉందోయ్! ఉండి తీరుతుందోయ్ అని నమ్మబలికే మతంలా ఆ వీథిలో మురికి కాల్వ అన్ని ఇళ్ళ పక్కనుంచీ సమానంగా, నిర్వికారంగా ప్రవహిస్తోంది.


ఆ వీథిలో అ ఇళ్ళకు ఓ పోలిక ఉంది. దాదాపు అన్ని ఇళ్ళూ అద్దెకు దొరుకుతాయి. అద్దెను ఇచ్చుకునే వాళ్ళలో ఓ పేర్రాజు ఉన్నాడు. పుచ్చుకునే వాళ్ళలో ఓ శంకరశాస్త్రి ఉన్నాడు.

శంకరశాస్త్రి అద్దెకు ఇచ్చే స్థల విశేషాన్ని గురించి—

"అసలూ గది అంటే ఏమిటి? నాలుగు వేపులా నాలుగు అడ్లున్నదీ అని. అటుచూడు. గాట్టిగోడ. ఇటు చూడు. గజదొంగ లయినా, గామాఅయినా వంచగలరటోయ్ ఈ కటకటాలు! ఇహపోతే ఇటు కర్ర పార్టీషనూ. అటు... సర్లే తడకే అనుకో. ఉండేది బ్రాహ్మలయ్యా! నీ పూతిక పుల్లకూడా వాళ్ళకి అవసరం లేదు. ఇహ మరుగు! బ్రహ్మచారి ముండావాడివి నీకెందుకయ్యా మరుగు? శుభ్రమయిన డ్రాయరు వేసుకుని హాయిగా పడుకో! మరుగుదొడ్డి ఉంది. పాకీదానికి రూపాయి పావలా! కుళాయికూడా ఉంది. ఆడవాళ్ళు లేనపుడు కోతివేషాలు వెయ్యకుండా నీ క్యూవాలీ అంటే నీళ్ళుకూడా పట్టవచ్చు. రెండు రూపాయలు పుచ్చుకుంటున్నాను వాటాకి. సర్లే. నిన్ను వదిలేస్తాను."



అయితే ఆ గది కొల్తలు నాలుగు ఇంటూ అయిదు. పేర్రాజు మరీ పొడుగు కాకపోటం కలిసొచ్చింది. వంటకోసం పరిచిన సామా నంతా ఓ రేకు పెట్టెలో సర్దేసి, ఆ పెట్టెని తన బట్టల పెట్టె, పుస్తకాల పెట్టెలమీదకి ఎక్కించి తే పడుకోడానికి చచ్చినంత జాగా! ఆ వి ధంగా ఆ ఖాళీ వరండామీద పదిరూపాయ లతో ఓ కళాఖండాన్ని సృష్టించిన మ.ఘ.వ శంకరశాస్త్రి బిళ్ళకచికల్లాంటి పాతికనోట్లన్నీ ఠంచన్‌గా మొదటి తారీకునే అందుకొంటూ — "సాటి బ్రాహ్మడివి గనక..." అంటూంటా డు.



ఇనప సామాన్ల కొట్టులో నమ్మకంగా పనిచే స్తూ నూటపాతిక తెచ్చుకుంటున్న పేర్రాజుకి ఆ పాతికా కాస్త బరువుగానే ఉంది.

ఆ బరువు తగ్గించుకోడానికి ఆ మానవుడు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. ఓ తల మాసినవాడు పది ఇచ్చి దాన్నే పంచుకోటా నికి సిద్ధమయాడు.

పేర్రాజు సంతోషం భరించలేక ఏడిచాడు.

ఏడుపులోంచే గదినంతా కలయజూశాడు. భూతంలాంటి ప్రశ్న.

ఇద్దరు ఎలా పడుకోవటం?

గదిలో పెట్టెలు లేకపోతే సులువుగా పడుకో వచ్చు.

గదిలో పెట్టెలు ఎక్కడికి పోతాయి?

దొరికింది, దొరికింది. పేర్రాజు మొహం గప్న వెలిగింది.

అతను పరుగువంటి నడకతో మనోరమా దగ్గర రాజరాజేశ్వరీ సా-మిల్లులోకి నడిచాడు.

చెక్కలు, చెక్కలు! పొడవాటి చెక్కలు! చేవయిన చెక్కలు! లావయిన చెక్కలు! చెట్ల తల్లులు మనిషి కిచ్చిన మహాద్భాగ్యాలు.

చుట్టూ చూస్తున్నాడు ఆ మానవుడు.

ఏ చెక్క నాలు క్కాలాలపాటు ఉంటుంది? దళసరిగా ఉంటే బలమా? బరువుగా ఉంటే బలమా? దళసరిగా ఉన్నవే బరువుగా ఉంటా యా? ఎక్కువ ఖరీదు పెడితేగానీ టేకూ, మద్దీ వంటివి రావా? ఇంతకీ చెక్కలు ఏ పద్ధ తిలో అమ్ముతారు? కేజీల్లోనా, మీటర్లలోనా? అసలు మోసపోకుండా కొనటం ఎలా?

సంశయాల్లోంచి డిపో ఓనర్‌ని సమీపించా డు.

"పట్టుకెల్లండీ! ఒరె శంకా! బాబుగారికి బల్ల సెక్కలు గావాలంట! సూపించు."

ప్రశ్నలమీద ప్రశ్నలు వేస్తున్నాడు పేర్రా జు.

జవాబు లిస్తున్నాడు కుర్రాడు.

హఠాత్తుగా వాడు—"సూడండి" అనేసి వెళ్ళిపోయాడు. తనని ఎవరూ గమనించలే దనిపించి బయటకి పోబోయాడు పేర్రాజు.

"ముందు సెక్క ఎంచండి. ఖరీదు కేంటి?" అన్న ఓనర్ మాటమీద పేర్రాజు తెగించి ఎంచాడు. తన కొలతకన్న అయి దంగుళాలు హెచ్చుగా ఉంది.

"దానికేం ఉందండి. పయిసా ఎగస్ట్రా అక్కర్లేదు. పట్టుకెళ్ళండి" అన్నాడు.

పేర్రాజు ఆలోచించాడు. ఓ వేపు తడికేగ దా! ఆమాత్రం ఎడ్జస్టవదా! ఊరికే వస్తున్నప్పు డూ, గత్యా గత్యా ఉపయోగపడేటప్పుడూ ఆ ముక్క వదులుకోమని ఎవడు చెప్పాడు.

పేర్రాజు బల్లచెక్కను ఇంటికి చేర్చాడు.

వ్యవహారం అడ్డం తిరిగింది. చెక్క పొడు గయి పోయింది. దాన్ని కొయ్యాలి. అంటే మళ్ళా ఏ మిల్లుకో మొయ్యాలి. రానూపోనూ రెండ్రూపాయలు రిక్షాలకి పొయ్యాలి. వాడు

ఊరికే కోస్తాడూ? ఎంతో కొంత ఇవ్వాలి. నాలుగూ ముప్పావలా చెక్కకి నాల్రూపాయల ఖర్చు. హా హతవిధీ! కిం కర్తవ్యం?

ఆ చిన్న గదిలోనే పచార్లుచేస్తూ తనకి తను నచ్చజెప్పుకున్నాడు. కోట్లాది దేవతలు అతని మొర విన్నారు. కాస్త ధైర్యాన్ని పోశారు.

ఇంటి కప్పు కమ్మీలనుంచి తాళ్లు వేలాడదీసి బల్లను బలవంతంగా తడికమీదకి తోసి ఏర్పాటు చేశాడు. అంతా పూర్తయేసరికి అర్ధరాత్రి పన్నెండయింది. ఒక్కమారుగా గది నాలుగింత లయింది. ముగ్గురు మనుములు హాయిగా దొర్లవచ్చు. ఎంతయినా ముసిలాయన మంచాడే! తన పాతికా తన కిచ్చేస్తే కరెంటు విషయంలో కలగజేసుకోడు అనుకున్నాడు పేర్రాజు, నిద్రపోయే ముందు.

మామూలుగానే తెల్లారింది. శంకర శాస్త్రి మామూలుగానే లేచాడు. కుళాయి నీళ్ళతో, భగవన్నామ స్మరణతో. మామూలుగానే స్నానం చేశాడు. అంతకు ముందురోజు చేసిన పాపాలన్నీ శివనామోచ్చరణలో మామూలుగానే పటాపంచ లయిపోతున్నాయి. కొత్త పుణ్యాలన్నీ కొండ లవుతున్నాయి. తన తండ్రి కట్టించగా తను తగలెయ్యకుండా మిగిల్చిన ఆ ఇంటిని ఆ కళ్ళు మామూలుగానే తడుముతున్నాయి.

అదేమి టది...?

మంత్రోచ్చారణ సన్నగిల్లింది. గుండె ఆగినట్టే ఆగి తిరిగి మరింత వేగంతో కొట్టుకోటం మొదలుపెట్టింది. కళ్ళు చూస్తున్న దారుణంవేపు కాళ్ళు లాక్కుపోయాయి.

అయింది ... అయింది ... అనుకున్నంతా అయింది!

తడికను చీల్చుకుని ముందుకు పొడుచుకు వచ్చిన బల్ల చెక్క- 'ఓరీ ముసలి ముండావాడా! కుర్ర ముండావాడికి అద్దెకు ఇస్తావట్రా?' అంటున్నట్టు వెక్కిరిస్తోంది.

కమ్మటి స్వప్నాల కౌగిట్లో పడుకున్న ఆ యువకుడు - గడచినరాత్రి తడిక జరుగుతుందనే అనుకున్నాడు గాని, అది స్తంభంలో దిగ్గొట్టిన మేకుకి కట్టేసి ఉండటం గమనించలేదు.

ఫలితంగా తడిక చిరిగెను. శంకరశాస్త్రి హృదయ కుసుమాన్ని తరిగెను.

ఇదేమయినా ఇల్లనుకున్నావా? అడివనుకున్నావా?

ఈ తడిక నా తాతకి తేరగా వచ్చిందా? నా తండ్రికి వచ్చిందా?

చెప్పా లనుకున్నావా? చెయ్యా లనుకున్నావా? చేసి చెప్పాలా? చెప్పి చెయ్యాలా?

ఈ విధమైన సంబంధం ఉండీ, లేనీ ప్రశ్నల వంటి మాటలతో, మాటలవంటి ప్రశ్నలతో పేర్రాజుమీదకి ఉరికాడు.

తడిక ఖరీదు వసూలు చేశాడు-ఇల్లు ఖాళీ చేసెయ్యమన్న నోటీసు ఇచ్చేశాడు. నమశ్శివాయ నమశ్శివాయ అనుకుంటూ లోనికి నడిచాడు శంకరశాస్త్రి.

అగ్గిమీద గుగ్గిలంలా ఉన్న ఆ మనిషిని సమీపించి—అయ్యా! నా అనుంగుమిత్రుడిని కూడా ఈ బహిరంగ స్వర్గంలోకే తెచ్చుకుంటాను—అన్న మాట అనే సాహసం లేకపోయింది పేర్రాజుకి. మొదటి దానికే మొగుడు లేకపోతే కడదానికి కల్యాణమా?

నోటీసుకి రిమైండర్లు అందలేదు.

పేర్రాజుకి పెళ్ళయిదాకా అక్కడే ఉన్నాడు. ఈలోగా అతని పూర్వజన్మ కర్మ ఫలించింది. ఉపాధికల్పనా విభాగం వారికి ఓ పుణ్యకార్యం చెయ్యా లనిపించింది. ఫలితంగా పేర్రాజు బి.ఆర్.ఓ.లో లేబరు అయాడు. బి.ఆర్.ఓ. పెరిగి డాక్ యార్డ్ అయింది. పేర్రాజు రెగ్యులర్ అయాడు. అలా అతను స్థిరపడగానే గుల్లిపాడువాళ్ళు పిల్ల నిస్తామన్నారు. తలిదండ్రులకీ, తోబుట్టువులకీ నచ్చింది! బుద్ధిగా పేర్రాజు పెళ్ళాడేశాడు.

అప్పుడు మొదలయింది అసలు సమస్య!

పెళ్ళాన్ని తెచ్చుకోవాలి కనుక ఇల్లు



కావాలి! ఈ బహిరంగ సామ్రాజ్యంలో అనంగ రంగాన్ని ఆవిష్కరిస్తా మంటే—దొడ్డికి ఓ అయిదూ, నీళ్ళకి మరో అయిదూ స్వీకరించి-శంకరశాస్త్రి ఒప్పుకుంటే ఒప్పుకోవచ్చు! పోతే, కనీసం ఓ గదీ, చిన్న వంటిల్లూ కావాలి! కనీసం డెబ్బయి రూపాయలు పొయ్యాలి. జీతం చూస్తే నూట అర్వై ఏడు! ఇహ తనేం తింటాడు? దానికేం పెడతాడు?

అయితే అయిందని దొండపర్తి, అక్కయ్యపాలెం వంటి దూరం పేటలలో కూడా ప్రయత్నించాడు. అంతటా అవే ధరలు! అవే సమస్యలు!

అన్ని సమస్యల్లోకీ తలమానికం బల్ల చెక్క సమస్య!

అనంత విశ్వంలో బ్రహ్మాండమైన నక్షత్రాలలో ఓ చిన్ని నక్షత్రం తాలూకు కుటుంబంలో ఓ గ్రహంమీద ఓ కాస్తమేర పొడిజాగాలో ఓ ఖండంలో, ఓ దేశంలో, ఓ రాష్ట్రంలో, ఓ జిల్లాలో, ఓ పట్నంలో అతి చిన్న ప్రాణి పేర్రాజుకి—అది అనంత విశ్వంకన్న రవ్వంత పెద్ద సమస్య!

మానవ జీవి తన ఆలోచనతో సంపాదించుకున్న మొట్టమొదటి సమస్య మత మయితే -పేర్రాజు తన సంపాదనతో తెచ్చుకున్న మొదటి వస్తువు ఆ బల్ల చెక్క!

అలా తిప్పి, ఇలా తిప్పి ఏదోలా దాన్ని పని చేయించాలని మానవ జీవి తాపత్రయ పడుతున్నట్టే—పేర్రాజుకి ఆ బల్ల చెక్కను ఎలాగయినా ఉపయోగించుకోవా లని ఉంది.


గోడలకి మేకులు కొట్టయినా సరే,ఇంటికప్పు కమ్మీలకు తాళ్ళు వేలాడదీసయినా సరే—దాన్ని ఉపయోగించాల్సిందే! అందుకు సరిపడా పొడవున్న గది కావాలి. దాన్ని మోసేంత బలమున్న గోడలు కావాలి. అదీ ముప్పయి అయిదు రూపాలయకే రావాలి!

నీ కిదేం పోయే కాలమయ్యా పేర్రాజు! డబ్బులు పొయ్యాలేవు! బల్ల చెక్క వదిలెయ్యలేవు! అవునూ...అది కోయించొచ్చు! వస్తువులు చేయించొచ్చు! అమ్మెయ్యొచ్చు...! ఇదేందయ్యా...ఇదో సమస్యంటావూ...? అంటూ మీరూ కోప్పడ్డారే అనుకోండి...

పేర్రాజు అంటాడు—"అయ్యా! సలహాల కేవీ(...లక్షన్నొక్కటి చెవుతారు. ఎలాగూ మారుతున్నప్పుడు మనతోబాటే మనవన్నీ పట్టే జాగా చూసుకోవడంలో దురా శేముందండీ? ఇరుగూ పొరుగూ చూసుకుంటాం. తూర్పూ పడమరా చూసుకోవాలి. దొడ్డీ కుళాయి చూడాలి.

సరెసరే! కథగానీ బాబూ!

దొరికింది. పేర్రాజుకి ఇల్లు దొరికింది. తపస్సు చేసి. తీర్థాలు సేవించీ రాజుగారు బిడ్డల మామిడి పండు సంపాదించుకున్నాడు! పేర్రాజు ఇల్లు సంపాదించుకున్నాడు-నగరం నడిబొడ్డున. మనోరమా సమీపంలో




అనుకున్న అద్దెలో, కోరుకున్న సెజులో!

ఇంటి ఓనరుడు మాణిక్యాలరావు!

టైఫాయిడో, లివరో విడి విడిగానూ, జాయింటుగానూ అడపాదడపా వచ్చిపోయి ఎదుగుదల లేకుండా మిగిలిపోయిన కుర్రాడిలా ఉం దా ఇల్లు! లావెట్రీల కోసం కట్టిన గోడను పెంచి, దానిమీంచి తాటివాసాలు దించి పైన రేకులతో మూసి, దానిమీద చెత్తా చెదారం వేసిన స్లాబ్‌లా తయారుచేసి డబ్బా రేకులతో అన్నివయిపులా మూసి, రెండుగా చీల్చి- దీర్ఘ చతురంగా ఉన్నదాన్ని పడకగదనీ, సమచతురంగా ఉన్నదాన్ని కిచన్ కమ్ డైనింగ్ కమ్ గెస్ట్ రూమ్ అనీ పేర్లు పెట్టి—అద్దె సలబై అనటంతో పేర్రాజు జీవితంలో మళ్ళీ సంతోషపు ఏడుపు వచ్చేసింది.

వెంటనే అడ్వాన్సు చేతిలో కుక్కేసి ఆ ఊపునే పోస్టాఫీసుకు పరుగెత్తాడు.

కాపురానికి పెళ్ళాన్ని తోలేయమన్న కబురు సట్టుకుని కార్డుముక్క గుల్లిపాడువైపు నడిచింది.

పొడవాటి మేకులు కొన్నాడు. గోడకి కొట్టాడు. చెక్క అమర్చాడు. చిన్న సామాన్లు అమర్చాడు. రంగం సిద్ధమయింది.

రాణీగారు దిగారు.

ఉడకేసిన కొత్త కందుల రుచీ. ఊచబియ్యం కమ్మటి వాసన కలబోసుకున్న కొత్త పెళ్ళాం కొత్తదనంలోంచి ఫోర్‌మాన్ గణేశన్ ఇచ్చిన సెలవు అయిపోవడంతో పేర్రాజుకి డ్యూటీకి బయల్దేరక తప్పలేదు.

ఆ రోజు వంట పూర్తి చేసుకున్నాక ఇల్లు సర్దడానికి నడుం బిగించింది కాంతం. భోషాణానికి దిగువగానూ. ట్రంకు పెట్టెకి ఎగువగానూ ఉన్న తన పూర్వోత్తరపు కాపురం పెట్టెని ఖాళీ చేసింది. దాన్ని బల్లమీదకి ఎక్కించింది. నెమ్మదిగా దాపుడూ సామాన్లూ. బట్టలూ అందులో సర్దింది. పేర్రాజు పెట్టెలు మూడింటిలో రెండింటిని ఎక్కించింది. నేల మీద చిన్నా చితకాకూడా ఉంచలేదు. మంచం వాల్చింది. బొంత వేసింది. తెల్లటి దుప్పటీ పరిచింది. గదంతా ఖాళీగా ఉంది. ముద్దొస్తోంది.

తృప్తిగా నిట్టూర్చింది.

ఒళ్ళు విరుచుకుంది. భర్తకోసం తయారవాలి. సబ్బు తీసుకొంది. తువ్వాలుకోసం మంచంమీద ఎక్కి పెట్టె మూత తీసింది. మళ్ళీ దబ్బుమని మూసింది.

దుబ్బు దుబుకుమన్న శబ్దం.

ఒక్క అంగలో కాంతం బయటికి ఉరికింది.

అంతే!

బల్లచెక్కతో సహా పెంచిన గోడ మొత్తం కూలిపోయింది.

గజగజ వణికిపోతూ పిచ్చిగా కేకలు పెట్టింది.

జనం పోగయి పోయారు.

గంట పెర్మిషన్ తీసుకొన్న పేర్రాజు ఇటు నుంచీ, నిద్రాభంగ మయిన మాణిక్యాలరావు అటునుంచీ.

ఆయనతో బాటు ఆయనకోపంకూడా వచ్చింది.

"నువ్వు నీ దిక్కుమాలిన గోడకోసం అరుస్తున్నావు గాని, నా పెళ్ళాం సమాధయిపోయేది. నువ్వు మనిషివేనా!" అని ఇతడూ—

"నీ పెళ్ళానికేం—దిమ్మచెక్కలా ఉంది. నీ బల్లచెక్కా- ట్రంకుపెట్టీ బానే ఉన్నాయి. పోయింది నా గోడ! నీ కించిత్తయినా విచారముందా. నువ్వు మనిషివేనా?" అని అతడూ.

"నీ అంతు తేలుస్తాను. నేను పోలీ స్టేషన్‌కి వెళతాను. జప్తు చేయిస్తాను" అని అతడూ—

"నీ అంతూ, నీ అబ్బ అంతూ నేనూ చూస్తాను. ఈ ఇంట్లో నువ్వెంతంత గుంజుతున్నావో రెంట్ కంట్రోల్ వాళ్ళు తేలుస్తారు" అని

ఇతడూ.

"ను వ్వసలు ఓ అమ్మకీ, ఓ అబ్బకీ పుట్టా వా?" అని అతడు—

"నువ్వు మాత్రం మహాపుట్టీశావులే ఓ అబ్బ కి!" అని ఇతడు— "రాత్రికి రాత్రే ఇల్లు ఖాళీ చేస్తాలే" అంటూ అరిచి అరిచి, పేర్రాజు పెళ్ళాం మొహంకూడా చూడకుండా జనంలోంచి నగరంలోకి నడిచాడు.

ఎక్కిన గుమ్మం, దిగిన గుమ్మం!

చీకటి పడిపోయింది. బిగుసుకుంటున్న పట్టుదల సెల్ఫ్ పిటీని పెంచుతోంది.

పెరుగుతున్న నగరం విశాఖపట్టణం.

మేడలు పెరుగుతున్నాయి. మురికివాడ లు పెరుగుతున్నాయి.

అద్దెలు పెరుగుతున్నాయి. అబద్దాలు పెరుగుతున్నాయి.

దరిద్రాలు పెరుగుతున్నాయి. దారుణాలు పెరుగుతున్నాయి.

మనిషికీ, మనిషికీ మధ్య ఎడం పెరుగు తోంది.

మనిషికీ, మనసుకీ మధ్య దూరం క్షణ క్షణం పెరిగిపోతోంది.

ఎటుపోతున్నదో తెలీని నగరంలో ఎటు పోతున్నాడో తెలీని పేర్రాజు బస్టాండ్‌కి ఎదు రుగా ఉన్న అమ్యూజ్‌మెంట్ పార్క్ వైపు నడిచాడు.

అమ్మకానికి అనేక నిషాలు.

కొనుక్కోడానికి కోట్లు అక్కరలేదు... అయి దొందలున్నా చాలు, అయిదు పైసలున్నా చాలు.

పేర్రాజు లబ్బరుగుంజలో దిగాడు.

రెండుసార్లు పోయింది. నిషా ఇంకా పూర్తి గా అందలేదు.

ఓ బలమయిన చెయ్యి భుజంమీద వాలింది.

బుర్ర తిప్పాడు.

"ఏటి, పంతులూ, ఇక్కడ జేరినా వేటి?"

"మీ ళ్ళందరూ ఎందుకో అందుకే!"

"మరొచ్చి ను వ్వెప్పుడూ అవుపణ్ణేదూ. టీ తాగీనాక వద్దాం పద!" అంటూనే ఆట ఆడి స్తున్న వాడివేపు తిరిగాడు నర °సింహులు. "నువ్వు సూసుకో, బాసూ! తిరిగొత్తాసూ."

ఇద్దరూ బయటకి వచ్చి ఓ టీ కొట్టులో దూరారు. "సదూకున్నోడివి... ఇదేం పని, పంతులూ!" అంటూ ఉచిత సలహాలు ఇస్తూ నే ఉన్నాడు తోటి లేబరు నర °సింహులు. పేర్రాజు దేనికీ సరిగ్గా జవా బివ్వలేదు.

"రెండు టీ!" ఆర్డరు వి °సిరాడు.

బల్లమీద సెటిలయాక అన్నాడు.

"ఇప్పుడు సెప్పు, పంతులూ, ఏ టనాగున్నా వ్?"

పేర్రాజుకి నర °సింహులు నచ్చలేదు. టీ కొట్టు నచ్చలేదు. బల్ల దగ్గర బంగారమ్మతో పళ్ళికిలించేవాళ్ళు నచ్చలేదు. లారీల డీజెల్ వాసన, మురికి నీటి వాసన కలగల్సిపోవడం నచ్చలేదు.

వాస్తవానికి అతను అంతకన్న అపరిశుభ్ర మైనచోట ఆయిలులో, మడ్డిలో పని చేస్తుంటా డు. టీ తాగుతాడు. అన్నం తింటాడు. ఓవర్ టైమ్‌లో వెళ్ళే టీ కొట్టు ఇంతకన్నా దుర్భ రంగా ఉంటుంది.

కాని, ఆ కుళ్ళు డాంగ్రీ విప్పేశాక...?

అలాటి టీ కొట్లవేపు కన్ను మలపలేడు! తోటి పనివాళ్ళతో మాట కలపలేడు.

నర °సింహులే అన్నాడు—"పొద్దుట హాకీ కి రానేదని ముఖద్దంగాడు గణేశన్‌కి రిపోర్టు సే °సినాట్ట..."

పొద్దుటి గొడవ గుర్తువచ్చి పేర్రాజుకి మరింత బాధ కలిగింది. తను బ్రాహ్మడు. అన్నింటితోబాటు అదీ మరిచిపోయి పొట్టకో సం ఇందులో జేరాడు. పొద్దుటే వర్క్‌షా పంతా రోజు కో బాచ్ ఊడవాలి. దానికి వాళ్ళు పెట్టుకున్న ముద్దు పేరు హాకీ. ఆ ఒక్కటీ తప్ప ఏ పనయినా చేస్తాడు.

"అదేటి, బాసూ, అనా గిర్దైపోతనావు. సూ పర్వయిజర్నాయాళ్ళ సెకిళ్ళు తుడి °సి, కారేజీలు మో °సి, పాలీసు పనులు సెయ్య టంకన్న డ్యూటీ తక్కువదా, బాసూ!"



వెన్నెల్లో ఆడపిల్ల సృష్టించిన
అమ్మకాల రికార్డును అధిగమించిన
యండమూరి వీరేంద్రనాథ్
సంపూర్ణ ప్రేమాయణం
రూ.20
నవసాహితి బుక్ హౌస్
ఏలూరు రోడ్, విజయవాడ-520 002
పుస్తకం ధరలో 10రూ.ల M.O.-చేయండి. మిగిలిన డబ్బుకి V.P.లో పంపగలం!

నూతన యవ్వనం పొందండి
సంతానవంతులు కండి. చర్మవ్యాధుల
నుండి విముక్తులు కండి.

శాస్త్ర ప్రయోగము వలన కలుగు
నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము
అంగము చిన్నదగుట, అపసర
కాలము౦దు ఆశుగతత.
సంతానము లేకపోవుట, సమస్త
చర్మవ్యాధులకు అద్భుతచికిత్స
పోస్టుద్వారా చికిత్స కలదు.
క్యాంపులు: ప్రతి ఆదివారం భీమవరం. షణ్ముఖలాడ్జి నందు ఉ॥ 9 గం॥ నుండి సా॥ 6-30 గం॥ వరకు ప్రతినెల 1, మరియు 16, తేదీలలో "రాజమండ్రి" హోటల్ అప్సర లో మధ్యాహ్నం 12 గం॥ నుండి రాత్రి 9 గం॥ వరకు
డా॥ డి. మార్కండేయులు
ఆయుర్వేద భిషక్. సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్ట్
పార్కు రోడ్, గుడివాడ-521 301
ఫోన్స్: 522 అండ్ 540

8-8-84

పేర్రాజు నోరు విప్పలేదు.

కంయ్ మన్నాడు నర "సింహాలు—" సెడామడా సెడామతా నాగభూషణంలా టాపిక్‌మీద టాపిక్ మార్చేస్తనానూ...ఓ ఉలుకు నేదు...పలుకు నేదు. ఏటి కత సెప్పు మీ?"

"ఇల్లుకోసం వెతుకుతున్నాను. దొరకలేదు, నర "సింహులూ!"

"ఓ "స! ఇంత యిసాపట్నంలో ఓ కొంప దొరకనేదా! దానికే "సిరాకయిపోతనావా? ఏం నదివినావు, బానూ, నువ్వు...?"

పేర్రాజు ఆత్రుతగా అన్నాడు—"రాత్రికి రాత్రి ఓ ఇల్లు కావాలి, బానూ?"

"ఏం టంతరిజెంటూ? ముం దా టీ తాగు."

పేర్రాజు చెప్పటం మొదలెట్టాడు.

"గోడ పడిపోనాదా! సెల్లమ్మకి దెబ్బల్తగిలీ "సినా యేటి?"

అంతవరకూ ఆ విషయమే స్ఫురణకి రాని పేర్రాజు కాస్త గాభరాగా— "చూడలేదు."

"ఆడకూతు ర్నొక్కర్తినీ వొగ్గే "స పా రిచ్చినావా...నువ్వేం మడి "సివి, పంతులూ? పద పద..."

మాణిక్యాలరావుగారి భార్య చాలా మంచిదిట. ఆమాత్రం ఆవిడ కాంతాన్ని ఆదరించక పోదు...అదే అన్నాడు.

"ను వ్వుత్తి పిచ్చిమాలోకం నాగున్నావ్! మడి "స పేనాల కేటవిందో సూడక ఇల్లు ఖాళీ సెయ్యమంటనాడు... ఆడు మడిసా, పశువా... నాయాలని...ఓ పట్టు పట్టీదాం! బయలెల్లూ..."

బలవంతంగా ఆపాడు పేర్రాజు. "వాడి పాపాన వాడే పోతాడు. నా కేదయినా ఇల్లుంటే చెప్పుదూ! పరువు నిలబడుతుందీ..."

"ఇల్లా!" అని ఓ క్షణం ఆగి—

"బానూ! ఓ పని సెయ్. మాఇంటి పక్కవోటా ఖాళీ అవుద్ది. ఈ వారం మా ఇంట్లో నర్దీసుకుందాం."

చప్పగా చల్లారిపోయాడు పేర్రాజు.

"కంచరపాలెంలోను...?!"

"అదేటి—అలా గయిపోనావు...మా వందరం ఉండీది కంచరపాలెవేఁ బానూ!"

న "సిగాడు పేర్రాజు—"అక్కడ దొడ్లు ఉండవుట." అతను అనలేకపోయిన మరో మాటకూడా ఉంది. బ్రాహ్మణ పొరుగు ఉండదుటా...?

పకపకా నవ్వాడు నర "సింహులు. "బానూ! మాఆడంగులు బతకటం నేదా? తింటం నేదా? నువ్వు మాతో పంజేత్తనావు గానీ...నీ బారియా మా వోళ్ళతో ఉండగూడదా, ఎర్రి పంతులూ? ఆడకూతురు బెగిలిపోయుంటది. పద! మా ఇంటికి తీసుకుపోదాం। । । తర్వాత సూద్దాం!"

అతని వేగం పేర్రాజుకి అందటంలేదు




కాని, ఆ వేగంతోబాటు అతనూ కొట్టుకుపోతున్నాడు.

ఆ రాత్రి...

కంచరపాలెం రైల్వే లైను పక్కనే ఉన్న చిన్ని కమ్మలవాసలో అది ఓ వాటా. బలమైన నర "సింహులు పేర్రాజు కంటికి రౌడిలా కనిపిస్తుంటాడు.

అలా కనిపించే ఆ మనిషి భార్యా పిల్లలతో సహా బయట పడుకున్నాడు—ఉన్న ఆ ఒక్క గదినీ కొత్త దంపతులకి ఇచ్చి.

భార్యను దగ్గరగా పొదవుకున్నాడు పేర్రాజు.

వచ్చీపోయే రైళ్ళ చప్పుడు రాత్రంతా అతనికి వినిపిస్తూనే ఉంది. పట్టీపట్టని నిద్రలో ఓ రాత్రివేళ అనిపించింది—'ఇలాంటి వాళ్ళలోకీ, ఇళ్ళలోకీ రాకుండా ఉండటాన్కి ఇన్నాళ్ళూ ఓ బల్లచెక్క కారణంగా కనుపించింది. దానికన్న బరువయినవీ; బలమయినవీ; మరి పోతూవున్న జీవితానికి ఏమాత్రమూ నప్పనివీ కంటికి కనిపించకుండా ఉన్న ఎన్నెన్ని బల్ల చెక్కలు కారణం కాదూ...!'

ఆ ఎరుక అతని సమస్య తీర్చింది.

నిద్ర వచ్చింది.

అవును మరి!

జ్ఞానానికి—అనుభవాన్ని మించిన మాధ్యమం లేదు.

మార్పుకి—అవసరాన్ని మించిన చోదకశక్తి లేదు. ■

వెలువడినవి
మీరు మెచ్చే... మీకు నచ్చే
శ్రీ కవితా వారి నవలా మాలికలు!

ప్రేమ సారథి - శ్రీమతి సరోజిని భీమరాజు - రూ. 20-00
తపస్విని - డా॥ వి.వి.బి. రామారావు. రూ. 20-00
జీనకి పెళ్ళి - శ్రీమతి హోతా పద్మినీదేవి రూ. 18-00
దారి తప్పిన మనిషి - చిట్టిబాబు రూ. 18-00
అంతం కాదిది ఆరంభం - భగీరథ రూ. 12-00
జీవిత జ్యోతి - కె.వి. రెడ్డి రూ. 11-00
నేటి భారతం - సింహం జయరామిరెడ్డి రూ. 10-00

మీ కోసం నగదు లక్కీ స్కీము ఏర్పాటు చేశాం

పై 7 నవలలు ఒకేసారి తెప్పించుకొను వారు మాత్రమే పోటీలో పాల్గొనుటకు అర్హులు. ఆఖరు తేది ఆగష్టు 14.
డ్రా తేది: ఆగష్టు 15
మొదటి బహుమతి రూ. 300/- రెండవ బహుమతి రూ. 200/-
మూడవ బహుమతి రూ. 100/-
విడిగా పుస్తకం కావలసిన వారు పుస్తకం ధరలో రూ. 10/- M.O. చేయండి. మిగిలిన డబ్బుకి V.P.లో పంపగలం!

శ్రీకవితా పబ్లికేషన్స్
ఏలూరు రోడ్, విజయవాడ-2